

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 23 డిసెంబర్ 2024 | 9 పేజీలు


# రైతును రాజు చేసే సంకల్పంలో భాగస్వామ్యమవ్వాలి

## - బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

## నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

సూర్య వేములవాడ




వేములవాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి మార్కెట్ కమిటీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు రాజుగా చేసే సంకల్పంలో భాగస్వామ్యాలు కావాలని సూచించారు.ఈ ప్రాంతంలో రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆ ఇబ్బందులను అధిగమించడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తూ, రైతులు పండించిన పంటకు మద్దతు ధర, సకాలంలో ఎరువులు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అండగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వం అన్నారు.అన్నదాతలకు ఆపన్న (మిగతా 2లో)

# రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

సూర్య వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిక్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుండే భక్తులుఆలయానికి చేరుకొని స్వామి వారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు.రాజన్నకు ఎంతో ప్రీతికరమైన కోడె మొక్కులు, తమ మొక్కుబడి కింద తల నీలాలుసమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా అధికారులు పర్యవేక్షించారు.



## మన మతాన్ని ప్రేమిస్తూ..

# ఇతర మతాన్ని గౌరవించాలి

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి

సూర్య, రాయికల్



పండుగలను గౌరవించే సంస్కృతి తెలంగాణ ప్రభుత్వానికి ఉందని,క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శవంతమైనవని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని మన మతాన్ని ప్రేమిస్తూ.. ఇతర మతాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. నిస్సహాయులపై కరుణ,సాటివారిపై ప్రేమ,క్షమా గుణం,సహనం,దాతృత్వం,త్యాగం లాంటి గుణాలతో ఏసు క్రీస్తు తన జీవితం ద్వారా మానవాళికి సందేశాన్ని ఇచ్చారని తెలిపారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి దివాకర్,బత్తిని నాగరాజు,గుమ్మడి సంతోష్, జలపతి,సాగర్,భూమయ్య,పాస్టర్ అశోక్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సేవలందించుటకు భరోసా కేంద్రాల ఏర్పాటు

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్

## - కరీంనగర్ కమిషనరేట్ భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి






బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాల నిస్తుందన్నాదని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. కరీంనగర్ కొత్తపల్లి నందు తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ కొరకు నూతనంగా, ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన భరోసా కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆదివారంనాడు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం భరోసా (మిగతా 2లో)

# బాధితులకు సేవలందించుటకు భరోసా కేంద్రాల ఏర్పాటు

**(మొదటి పేజి తరువాయి)**



కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, నూతన భరోసా కేంద్ర నూతన భవనాన్ని ప్రారంభించారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేయబడిన గదులు, వాటిలో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారానన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి అందుబాటు లోకి రానున్నాయన్నారు. లైంగిక వేధింపులకు గుర్వైన బాధిత మహి ళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్, జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు.



హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి, ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ , ఏసీపీ మాధవి , ఇన్స్పెక్టర్ శ్రీలత , ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతును రాజు చేసే సంకల్పంలో భాగస్వామ్యమవ్వాలి

**(మొదటి పేజి తరువాయి)**




హస్తమందించేదే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని చాటిచెప్పారు. ఆనాడు రైతులు పడే ఇబ్బందులను చూసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామని, బిఆర్ఎస్ వారు రైతు రుణమాఫీ పేరిట పావలా పావలా చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువు దీరక సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 25 లక్షల మందికి 21 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతులకు వివిధ రూపాలలో 55 వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు..గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడలో సుమారు 1000 కోట్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని,గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను నేడు నెరవేర్చే బాధ్యత ప్రజలు మనకు ఇవ్వడం జరిగిందన్నారు. నాపై గెలుపొంది 14 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రమేష్ బాబు చందుర్తి మోత్కరావుపేట రోడ్డుకు అనుమతులు తీసుకురాలేకపోయారని, నేను ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరంలోనే చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. మొదటి స్టేజి పనులు ప్రారంభం చేసుకోవడానికి అనుమతులు లభించడం జరిగిందని, మరిపెల్లి ప్రాజెక్టు, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులుముమ్మరంగ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వేములవాడ ఆలయవిస్తీర్ణంతోపాటు, రోడ్డు వెడల్పు పనులకు చేపడతామని, బిఆర్ఎస్ వారు విద్వేషపు వాట్సప్ యూనివర్సిటీల ద్వారా రోతల పుట్టించే ప్రజలు తప్పుదారి పట్టించే రాతలు, రాజన్న భక్తులను తప్పుదారి పట్టించే రాతలు రాస్తున్నారన్నారు. అమావాస్యకు,పున్నంకు వచ్చే వచ్చె వారు కూడ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, రాజన్న సొమ్ము అనా పైసా కూడా వృధా కాకుండా రాజన్న ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కుట్ర కుతంత్రాలు చేసుకుంటూ ప్రభుత్వానికి నిందలు ఆపాదించాలని చూస్తున్నారని, వారు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను రాజన్న భక్తులు, ప్రజలు గమనించాలని తెలిపారు. రాజన్న భక్తులకు మెరుగైన సేవలు కల్పించడానికి కృషి చేస్తున్నామని, రాజన్న సొమ్ము అణ పైసా కూడా వృధా కానివ్వనన్నారు. ఎలాంటి పొరపాటు ఎక్కడ కూడా జరగలేదని, 24 గంటలు కాకముందే అధికారులు రాజన్న ఆలయ సొమ్ము వృధా కాలేదని ప్రకటన ఇచ్చారని, అధికారులు ప్రకటన ఇచ్చిన కూడా కొందరు ఇష్టానుసారంగా మాటలు మాట్లాడుతూన్నారని,రాజన్న ఆలయ అభివృద్ధి చేసే భాగ్యం కల్పించినందుకు నా జీవితం ధన్యమైందన్నారు. బీఆరెస్ లాగా ఏటా 100 కోట్లు ఇస్తానని తప్పించుకోలేదని, మాట ఇవ్వకున్నా రాజన్న ఆలయ అభివృద్ధికి బడ్జెట్లో నిధులు కేటాయించడం జరిగిందని, రాజన్న ఆలయంపై అపవాదు వేస్తే రాజన్నను రాజకీయాల్లోకి తీసుకురావాలని చూస్తే పుట్టగతులు ఉండవన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై పోటీ పడదామని, రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతే కొందరు జీర్ణించుకోలేకపోతున్నాంని, ప్రతిపక్షాలు అధికార పార్టీపై వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు ఘన స్వాగతం

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మెల్సీ, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు డాక్టర్ బల్మూరి వెంకట్ కు ఆదివారం హుజురాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ లకు చెందిన నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాలతో సత్కరించారు. టపాకాయలు కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిజమైన కార్యకర్తనని అన్నారు. అధిష్టానం చెప్పినట్లు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు తో కలిసి ముందుకు వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రణవ్ బాబు మార్గదర్శకంలో పని చేస్తుందని అన్నారు. ప్రజల బాగు కోసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, ఇమ్మడి దయాకర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

**- ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మాదన వీర శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్య శిబిరాలతో అనారోగ్య సమస్యలు ముందే తెలుసుకొని చికిత్స చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజల కోసం మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ శిబిరంలో 261 మందికి ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వేణుగోపాల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ,ఈసిజి , 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదని వీరశేఖర్, తక్కిడి రవీందర్ రెడ్డి, మాతంగి శంకర్, కిరణ్, మాదని వీరయ్య, నగునూరి శ్రీనివాస్, గాంకిడి లక్ష్మారెడ్డి, మాదని సంతోష్, అడిచెర్ల తిరుపతి, మాదని వీర శంకర్, అడిచెర్ల మహేందర్, వడ్లకొండ సాయికిరణ్, మాదన శ్రీనివాస్, పోలు రమేష్, గంగిడి బాపురెడ్డి, జక్కోజు రమేష్, జక్కోజి సురేష్, శ్రీరామోజు శ్రీనివాస్, ధుండే వీర శేఖర్, ధుండే సతీష్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో " ఫామ్ - జామ్ - ఫామిలి - ఫన్" అనే పేరుతో వార్షిక క్రీడోత్సవాలను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సంధర్భంగా తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు మనోల్లాసానికి ప్రత్యేకంగా ఆటలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో తల్లిదండ్రులు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులు చేసిన కవాతు, కర్రసాము, పిరమిడ్స్ విన్యాసాలు మరియు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద రావు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆనందాన్ని కలుగజేస్తాయి. కావున విద్యార్థులు తమ నిత్య జీవితంలో క్రీడలకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాలి అని హితోపదేశం చేశారు. పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు, విధ్యార్థిని విధ్యార్థులకు పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విధ్యార్థిని విధ్యార్థులను తల్లిదండ్రులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, రాకేష్, ప్రాచీ, హనుమంతరావు, వి.యు.యం. ప్రసాద్, టి. యస్వి. రమణ, ప్రధానోపా ద్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
సోమవారం 23 డిసెంబర్ 2024 3


# ఎమ్మెల్యే స్ఫూర్తి తోనే రహదారికి అనుమతులు

**సూర్య చందుర్తి**

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతోనే మోత్కరావుపేట రహదారి నిర్మాణానికి పరిపాలన అనుమతులు వచ్చాయని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి అన్నారు.ఆదివారం చందుర్తి మండలకేంద్రం లోని పాత్రికేయుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు మోత్కరావుపేట



రహదారి కోసం పనిచేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల అప్పుడు లబ్ధి కోసమే మొత్కరావుపేట రోడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి ఓట్లు వేయించుకున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోపే మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఘనత ఆది శ్రీనివాస్కే దక్కిందన్నారు. కొంతమంది ఇతర పార్టీ నాయకులు మా చొరవతోనే మోత్కరావుపేట రోడ్డు మంజూరు అయిందని చెప్పుతున్నారని, మరి కొందరు సెంట్రల్ లైటింగ్ కోసం ఎమ్మెల్యేను కోరడం జరిగిందని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్ నాయకులు పులి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు

**సూర్య వేములవాడ**

సోషల్ మీడియాలో తప్పుగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ శాఖ హెచ్చరించింది.సోషల్ మీడియా వేదికగాశాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెట్టవద్దని పేర్కొంటూ పోలీస్ శాఖ తరపున ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా తప్పుగా వ్యక్తులను కించపరచడం, మనోభావాలు దెబ్బ తీసేలా పోస్టులు పెట్టడం ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా దూషణలు చేసుకోవడం, అసత్య ప్రచారాలు చేయడం, కల్పితాలు సృష్టించడం మానుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు చేపట్టడం, శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం, ఇతరులకి పరువుకి భంగం కలిగే విధంగా వ్యవహరించడంపై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదిక ఫేస్ బుక్, వాట్స్ అప్ గ్రూప్స్, ఎక్స్ లో షేర్ చేసిన, పోస్ట్ చేసిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాంటి సమస్యలు ఉన్నవారు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఓల్డ్ అర్బన్ కాలనీలో ఎల్షద్దాయి మిని స్ట్రీస్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.యేసు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.

## యువజన కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**సూర్య తంగళ్ళపల్లి**



యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రెండవసారి సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా గెలుపొందిన తంగళ్ళపల్లి కి చెందిన చుక్క రాజశేఖర్ ముదిరాజ్ను ఘనంగా సన్మానించిన జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఫిషరీస్ చైర్మన్ రామచంద్రం, భూమేష్, వెంకటస్వామి,హన్మాండ్లు, జంగంపల్లి శేఖర్, నరసయ్య, భద్రాచలం,శ్రీనివాస్,నరేష్,నాగరాజు,వివిధ మండలాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాచ విద్యాసాగర్ గురువు స్వామి ఆశీస్సులతో కల్లూరి రాజు గురుస్వామి, ఎర్రం శంకర్ గురు స్వామిల ఆధ్వర్యంలో 22 మంది స్వాములు 41 రోజులు మాల దీక్ష ధరించి ఆదివారం రోజున



ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు.

## నేడే మెగా హెల్త్ క్యాంపు

**- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట తండా సేవాలాల్ జగదాంబ దేవాలయం దగ్గర సోమవారం నేడే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో నిష్ణాతులైన వైద్య బృందం కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్, పీడియాట్రిషన్, గైనకాలజిస్ట్ వంటి నిపుణులైన వైద్య బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయ నున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుక హాజరైన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కొనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన బుట్టం సింగరయ్య-లింబవ్వల కుమారుని వివాహ వేడుక ఆదివారం ధర్మారంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో జరగగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,అరె మహేందర్, శివతేజ రావు,సిద్దంశెట్టి శ్రీనివాస్, నాగుల రాజు గౌడ్,బీరయ్య, గోపాల్ రావు తదితరులు ఉన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు అన్ని పోటీలలో పై చేయి సాధించడం చాలా గొప్ప విషయమని, వారి స్ఫూర్తి క్రీడా రంగానికి మార్గదర్శకమని ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక కరీంనగర్లో డా.బి. ఆర్.అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలోని



ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులకు వారి సొంత నిధులతో క్రీడా దుస్తులు సమకూర్చి పంపిణీ చేసి ఫ్రెండ్లి టోర్నమెంట్ ను ప్రారంభించి శుభాభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా క్రీడారంగానికి చేయుతనిస్తున్న వారిని పలువురు క్రీడాకారులు అభినందిస్తూ రానున్న ఎన్నికలలో విజయం వైపు పయనించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు గుంటపల్లి స్వామి, రవీందర్ రెడ్డి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామం ఇటవల మాట్ల బాబు అనారోగ్యంతో మరణించగా వారి కుటుం బానికి ప్రగాట సానుభూతితో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ మండల అధ్యక్షులు లక్కం బాబు, పార్లమెంట్ కోఆర్డినేటర్ భూక్య గజన్ లాల్ నాయక్, అడవి పదిర గ్రామ శాఖ అధ్యక్షులు పని నర్సింగం, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కడార్లక నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల్ ఉపాధ్యక్షులు పని శివరామ కృష్ణ, కలిసి 50కేజీల బియ్యం మరియు నూనె నిత్యవసర సరుకులను అందజేశారు.

## రైతులకు ఉచితఎరువుల పంపిణీ

**- జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండ సురేందర్**

**సూర్య గంభీరావుపేట**



మండలంలో సుమారు 40 మంది రైతులకు రూ.20వేలు విలువచేసే అధిక దిగుబడి నిచ్చే హుమిక్ గ్రాణుల్స్ (గంట మందులు) జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండ సురేందర్ సొంత డబ్బులతో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో రైతులకు ఉచిత మందులు పంపిణీ చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చాయ్ దునియా రాష్ట్ర డైరెక్టర్ బండ



సుదర్శన్ మాజీ వార్డ్ మెంబర్ల పురం అధ్యక్షుడు బండ రమేష్, శేరిపల్లి సతీష్, బండ విజయ్, సిబ్బంది నాగరాజు, చిలుక నందు, బండ నరేష్, చేరిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూరు 'శ్రీ శేషాద్రి ఫంక్షన్ హాల్', పకృతి రిసార్ట్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య ఇల్లంతకుంట**



మండలంలోని పోత్తురు గ్రామంలోని శ్రీ శేషాద్రి ఫంక్షన్ హాల్, పకృతి రిసార్ట్ల యజమాని పోలే శ్రీనివాస్ ముద్రించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపెల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి, చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి, ఎంపిపిలు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు మహిళ నాయకులు, శ్రీ ప్రకృతి రిసార్ట్ & శ్రీ శేషాద్రి ఫంక్షన్ హాల్ యజమాని పోలె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకట స్వామి వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



నిరుపేదల కోసం పరితపించే స్వర్గీయ మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి పదవ వర్ధంతి వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్య మానికి, తెలంగాణలోని పేదల బాగు కోసం ఆయన చేసిన పోరాటాన్ని పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, కొలిపాక సారయ్య, సొల్లు దశరథం, అప్పల రఘుపతి, సొల్లు మహేందర్, గడ్డం దయాకర్, సొల్లు రమేష్, కొత్తూరి జీవన్, దాట్ల ప్రభాకర్, చౌదరి స్వామి, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.

**- హైదరాబాద్కు తరలి వెళ్లిన నాయకులు**

మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి పదవ వర్ధంతి వేడుకలు హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి అంబేద్కర్ కాలేజీలో జరగగా పలువురు నాయకులు తరలి వెళ్లారు. పలువురు మంత్రులు, కాకా కుమారులు పాల్గొన్న కార్యక్రమంలో హుజురాబాద్ కు చెందిన పాక సతీష్, తొగరు బుచ్చయ్య, దొంత చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 23 డిసెంబర్ 2024 5


# కొత్త బొగ్గు బావులు వస్తేనే సింగరేణికి మనుగడ

## - రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించాలి - కార్మికుల సమస్యల పై ప్రత్యేక దృష్టి - ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**సూర్య-గోదావరిఖని**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త బొగ్గు బావులకు అనుమతులు ఇస్తేనే సింగరేణి సంస్థకు మనుగడ ఉంటుందని, లేకుంటే భవిష్యత్తు లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఆ యూనియన్ రామగుండం ఏరియా-1 బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల మనసులో ఏఐటియుసి పై విషబీజాలు నాటుతూ వారిని అయోమయానికి గురి చేస్తున్నారని, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తాము భయపడేది లేదని, తాము కార్మికుల పక్షమని స్పష్టం చేశారు. సింగరేణి లో ఎన్నికలు అవసరం లేదని యాజమాన్యం తో కుమ్మక్కై కార్మికులకు ద్రోహం చేసిన సంఘాలు ఏఐటియుసి పై ఆరోపణలు, విమర్శలు చేసే నైతిక అర్హత లేదని అన్నారు. ఏఐటియుసి గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన తరువాత పది నెలలకు గుర్తింపు పత్రాన్ని అధికారులు ఇవ్వడం జరిగిందని, ముఖ్య మైన సమస్య




లను స్ట్రక్చర్డ్ సమావేశంలో మాట్లాడడం జరిగిందని, కొన్నింటి పై అవగాహన కుదిరిందని, మిగతా వాటిని సిఅండ్ఎండి లెవెల్ మీటింగ్ లో మాట్లాడుతామని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని వాటిని ఏఐటియుసి తమ పోరాటాలతో తిప్పి కొడుతుందని, కార్మికుల పక్షాన పోరాడుతామని తెలిపారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.33వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో పాతబడిన మిషన్లతో బొగ్గు ఉత్పత్తి చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కొత్త మిషన్ ల కోసం బడ్జెట్ అవసరం ఉందని, సింగరేణి యాజమాన్యం వద్ద బడ్జెట్ లేదని, ఎన్టీపీసీ కి సరఫరా చేస్తున్న బొగ్గుతో వచ్చే డబ్బులు కార్మికుల వేతనాలకు అతి కష్టం మీద ఇస్తున్న విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని కోరారు. యూనియన్ మెంబర్ షిప్ కు కార్మిక వర్గం సహకరించి ఏఐటియుసి ని మరింతగా బలోపేతం చేయాలని రాజ్ కుమార్ కోరారు. ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, మిట్ట శంకర్, కే.శ్రీనివాసరావు, ఎం.డి.సోహేల్, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, ప్రజా సంఘాల నాయకులు ఎం.సూర్య, ప్రీతం, ఎం.ఎ.గౌస్ తో పాటు ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమాన్ పూర్‌లో మరో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు కసరత్తు

## - కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లి - పల్లెలతో ఏర్పాటుకు సన్నాహాలు - ప్రతిపాదనల్లో నిమగ్నమైన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోనే కమాన్ పూర్ పెద్ద గ్రామ పంచాయతీగా పేరొందిన సంఘతి తెల్సిందే. ఈ కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి 1981 వ సంవత్సరంలో గుండారం, రాజాపూర్ లతో గుండారం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన అనంతరం 2018వ సంవత్సరంలో కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లె గ్రామాలతో సిద్దిపల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. ఇప్పటికే కమాన్ పూర్ గ్రామ పంచాయతీ నుండి రెండు గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. ఇప్పుడు తాజాగా మూడోవ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కానుంది. ఈ నూతన గ్రామ పంచాయతీలో కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలతో కిష్టం పల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కిష్టంపల్లె ను నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కొందరు వినతి పత్రాలు అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు రాగానే డీ.పీ.వోకు ఆ తదుపరి కమాన్ పూర్ మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్ లకు మౌఖిక ఆదేశాలు జారీయైనట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కిష్టంపల్లె నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుకు బాపూజీ నగర్, పిల్లిపల్లెలతో కలిపి ఏర్పాటుకు సంబందించిన మ్యాప్ తయారీలో మండల అధికారులు నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా మరికొద్ది రోజుల్లో కమాన్ పూర్ మండలంలో మరో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కావడం మాత్రం తథ్యంగా మారనుంది. ఇది ఇలా ఉండగా పరిపాలన సౌలభ్యంలో భాగంగా చిన్న గ్రామ పంచాయతీల ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుండడం పరిపాటే. అయినప్పటికీ ఈ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కాబోయే కిష్టంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాల ప్రజల అభిప్రాయాలు సేకరిస్తారా? లేక పరిపాలన సౌలభ్యం కోసమంటూనే నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు ప్రక్రియను అధికారులు ముగిస్తారో ఈ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు పై వివిధ రాజకీయ పార్టీల వైఖరి ఎలా ఉండబోతుందో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయో మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని కాట జాన్విత

**సూర్య, జూలపల్లి**



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన వడ్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కాట జాన్విత ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రమేష్ తెలిపారు. ఈనెల 14న పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జాన్వితను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. నేటి నుండి 25వ తేదీ వరకు మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు ఎలగం మహేందర్, విద్యార్థిని జాన్వితలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, అభినందించగా గ్రామానికి చెందినసామాజిక కార్యకర్త కన్నం భరత్ మాట్లాడుతూ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించి మాణిక్యాలుగా తీర్చిదిద్దుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రోత్సహిస్తే గ్రామీణ విద్యార్థులే పట్టుదల కృషితో ప్రతిభ చూపిస్తారని పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకొస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని జాన్వితను, ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

## సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంతి (రిటైర్మెంట్) ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ నెల సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాలులో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించుకున్నారు. త్వరలో ఒక కమిటీ వేసుకుని విశ్రాంతి



ఉద్యోగుల సమస్యలపై తీర్మానం చేసి సింగరేణి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని తీర్మానించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాజీ ఉద్యోగులు సంతోషంగా కలుసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పలకరించుకున్నారు.

## కాకాకు కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గడ్డం వెంకటస్వామి (కాకా) పదవ వర్ధంతి వేడుకలను పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బూషణవేని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 8 సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా పనిచేసిన కాక బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వారు అన్నారు. తెలంగాణ సాధన లోను ఆయన పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూత గద్ద సంపత్, పుష్పకళా శ్రీమాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, మైనార్టీ నాయకులు సజ్జాద్, మసూద్, కాజా నదీమ్, నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, కొలిపాక సంపత్, గంగుల సంతోష్, బాలసాని సతీష్, విజయేందర్ రెడ్డి, సంపత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



మాజీ కేంద్ర మంత్రివర్యులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట స్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తా వద్ద వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ కాకా చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, చాగంటి శంకర్ కొండగట్టు, మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, మార్కరాజు, తిరుపతి రెడ్డి, అన్వర్, మెరుగు రాజేశం, మహేష్ సంపత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గ్రామ పంచాయతీగా ఆవిర్భవించనున్న ములకలపల్లి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల రెవెన్యూ గ్రామమైన ములకలపల్లి త్వరలో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కాబోతుంది. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఆదేశాలు జారికాగా అధికారులు ములకలపల్లి గ్రామాన్ని కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటుకు సంబందించిన ప్రతి పాదనలను అధికారులు ప్రభుత్వానికి నివేదించినట్లు తెల్సింది. ఈ నేపథ్యంలో ఒక వైపు ములకలపల్లి, మరో వైపు కిష్టం పల్లెలు కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాబోతుండడంతో కమాన్ పూర్ మండలంలో గ్రామ పంచాయతీల సంఖ్య ఇది వరకు తొమ్మిదిగా ఉండగా తాజాగా మరో రెండు కొత్త గ్రామ పంచాయతీలను కలుపుకొని పదకొండు గ్రామ పంచాయతీలకు చేరుకోనుంది.

## ఘనంగా దివంగత కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి వర్ధంతి

**సూర్య, జూలపల్లి**

మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 10వ వర్ధంతి సందర్భంగా వివేక్ యువసేన అధ్యక్షుడు పాటకుల మహేష్, ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాక విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోచాలు, మాజీ చైర్మన్ పాతకుల అనిల్, శాతల్ల కాంతయ్య,దండే వెంకటేశ్వర్లు,బండి స్వామి,అమరగని లింగయ్య,ఫకీర్ మహమ్మద్,చెరుకు కనకయ్య,పెసరు లచ్చయ్య,చింతమల్ల వీరయ్య, పాటకుల కృష్ణ,గీస శంకరయ్య, వెంకట రాజం, చీదురు శ్రీనివాస్,రామస్వామి,మొండయ్య,కొప్పుల శ్రావణ్ కుమార్, జవాజి చంద్రమౌళి,లక్ష్మన్,మహేందర్, మహేష్, నవీన్, సంపత్, సతీష్, సురేందర్,అజయ్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కరీంనగర్ ను జయప్రదం చేయండి

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 23న జిల్లా కేంద్రంలో జరిగే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య తెలిపారు. ఈ సమావేశంలో పార్టీలకతీతంగా మాదిగలంతా పాల్గొనాలని అన్నారు. మాదిగల ఐక్యతను చాటి భవిష్యత్తులో అభివృద్ధిని చేసుకునే దిశగా కలిసి ముందుకు సాగాలని ఆయన అన్నారు.

# బిజెపి బలపరిచే ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరు?

## - బరిలో నిలుస్తున్న ఆశవాహులు - బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందా?

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి నుండి ఎమ్మెల్సీ పట్టభద్రులు ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు చాలామంది ఆశవాహులు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి హై కమాండ్ మాత్రం అభ్యర్థిని ప్రకటించేందుకు ఆచితూచి అడుగులు వేస్తుంది. ఇప్పటివరకు అభ్యర్థత్వం తమకే ఖరారు అవుతుందని ధీమాతో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు వెనక్కి తగ్గినట్టు పార్టీలో వినిపిస్తుంది. గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన నేతలను బిజెపి వెనుకంజ లో ఉంచడంలో మరింత ఉత్కంఠ పెరిగింది ఎవరిని అభ్యర్థిగా ప్రకటించాలని విషయంలో పార్టీ అధిష్టానం ఉక్కిరి బిక్కిరి లో ఉంది. ఇందులో కొందరి పేర్లు క్షుణ్ణంగా పరిశీలిస్తుందని సమాచారం. ఈసారి గెలుపు గుర్రం తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ ఫౌండర్ గత సంవత్సర కాలంగా అన్ని జిల్లాలను మండలాలను సందర్శిస్తూ అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కష్టపడుతున్న డాక్టర్ బండారి రాజ్






కుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం. స్వతహాగా సింగరేణి బిడ్డ అయినా రాజ్ కుమార్‌కి గోదావరిఖని నుంచి గోలేటి వరకు ప్రజలందరూ మద్దతు తెలుపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో సేవలందిస్తూ అలాగే ప్రజల్లో ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజలు ఆశీస్సులతో తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోర్స్ స్థాపించిన డాక్టర్ బండారి రాజ్ కుమార్ గారు అటు వైద్య రంగంలో విద్యారంగంలోనూ ప్రజా సేవలో ఏమాత్రం తీసిపోలేదు ప్రజల్లో గట్టి పట్టును సంపాదించుకున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ కి బిజెపి అధిష్టానం పచ్చ జెండా ఊపనుందా? ఇది ఇలాగే ఉండగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ మరియు బిజెపి కీలక నేతలతో సత్సంబంధాలు ఉన్నట్టు సమాచారం మరియు

**- బీసీ సీఎంని ప్రకటించిన బిజెపి బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందా?**

దీనికి తోడుగా బీసీ సామాజిక వర్గం సంఘాలు భారీ మద్దతుతో పాటు మరియు మున్నూరు కాపుల మద్దతుతో అటు వీరు స్థాపించిన టీ జి ఫ్ గ్రాడ్యుయేట్ ఫోర్స్ మెంబర్స్ వారి ఆశీస్సులతో ఎమ్మెల్సీ బరిలో దిగనున్నారు. ఇదిలా ఉండగా గతంలో తెలంగాణ సాయుధ పోరాటంలో గాంధీ మెడికల్ కాలేజ్, డాక్టర్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మరియు నరేంద్ర మోడీ విధివిధానాల్లో అనుచరిస్తూ ఆచరిస్తూ వారి అడుగుజాడల్లో సాగుతున్నారు.

# దళితులపై కౌశిక్ రెడ్డిది దొంగ ప్రేమ

## - ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**సూర్య జమ్మికుంట**

దళితులపై కౌశిక్ రెడ్డిది దొంగ ప్రేమ అని ఎమ్మెల్సీ బాల్మూరు వెంకట్ విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో ఆయనను కలిసిన పలువురు మహిళలు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక తాము ఇబ్బందులు పడుతున్నామని జమ్మికుంట రైల్వే స్టేషన్లో బ్రిడ్జ్ నిర్మించాలని ఇందిరమ్మ ఇండ్లు వేగంగా మంజూరు చేయించాలని కోరారు. బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్తో కలిసి ప్రయత్నం చేస్తానని సంవత్సరంలోగా ఇందిరమ్మ ఇండ్లు అందరికీ అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి దళితులపై ఎలాంటి ప్రేమ లేదన్నారు.



రెండవ విడత దళిత బంధు కోసం డిమాండ్ చేస్తున్న కౌశిక్ రెడ్డి ఎన్నికల ముందు తానే దళిత బందును ఆపించినాడని తనను ఎన్నికల్లో గెలిపిస్తే రెండవ విడత దళిత బందు మంజూరు చేయిస్తానని దళితులను మోసం చేశాడని విమర్శించారు. దళితులపై ఆయనకు ప్రేమ ఉంటే మొదట ఉప ఎన్నిక సమయంలో బిఆర్ఎస్ సభకు వెళ్తూ శాలపల్లి వద్ద మృతి చెందిన ఇద్దరు దళితుల కుటుంబాలకు ఇచ్చిన హామీ మేరకు 10 లక్షల చొప్పున పరిహారం ఇప్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో కౌశిక్ రెడ్డి ప్రవర్తన హుజురాబాద్ ప్రజలు సిగ్గుపడే విధంగా ఉందన్నారు. హుజురాబాద్ ప్రజల సమస్యలను రైతుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడానికి ఆయనను గెలిపిస్తే పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం కోసం అసెంబ్లీలో దళిత స్పీకర్ పై కాగితాలు విసిరేస్తూ హుజురాబాద్ పరువు తీస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం బాధ్యతతో వ్యవహరించాలని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఎండి సలీం, వొల్లాల శ్రీనివాస్, సలీం పాషా, వాసాల రామస్వామి, ఎగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర, శ్రీకాంత్ దాసు తదితరులు ఉన్నారు.

## బాధితుడికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శ

**- క్యాలెండరు ఆవిష్కరణ**

**సూర్య, చొప్పదండి**





చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తండ్రి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. అనంతరం చొప్పదండి పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, నలిగంటి మల్లీశ్వరి, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చిలుముల స్వప్న, మునిగాల చందు, గుర్రం రాజేందర్ రెడ్డి, కదారి శంకర్, చీకటి కుమారస్వామి, జక్కుల అనిల్ కుమార్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, నల్లాల అఖిల్, మచ్చ రమేష్, కోలాపురి శ్రీకాంత్, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు,పెద్ది శ్రీనివాస్, తొడేటి డేవిడ్, సత్తు శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, బండారి సంపత్, రాజన్నల తిరుపతి, సంబోజి సునీల్, వెల్మ కృష్ణారెడ్డి, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్యాణపు శ్రీనివాస్, దూస కైలాసపతి, సోమిడి శ్రీనివాస్, రమేష్, తిరుపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడ్యుకేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్‌లో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా హుసేనీ పూరా ప్రాంతంలో ఎడ్యుకేర్ స్కుల్ ఆఫ్ ఎక్సలెంట్' పాఠశాలలో ఈ రోజు 21-12-2024 ఫుడ్ ఫెస్టివల్ - 2024 ఘనంగా జరిగింది. సుమారు 500 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజవంతం చేశారు. విద్యార్థులు రకరకాల రుచికరమైన వంటకాలు అందరిని అకర్షించాయి. దీనికి ముఖ్య అతిథిగా AIMIM యువనాయకుడు SK. ఖాలిద్. పాఠశాల డెరెక్టర్ షోయబ్ అహ్మద్ ఖాన్, "చైర్మెన్" అమీర్ అహ్మద్ ఖాన్, ప్రిన్సిపాల్ షాహబుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ సయీద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గోన్నారు.





## కుట్టు మిషన్ అందజేత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగరు చెందిన నిరుపేద వైశ్యురాలు రాజమణి ఆర్థిక పరిస్థితి బాలేనందువల్ల మమ్మల్ని ఏమైనా సహాయం అందించగలరు అని సంప్రదించగా వారి యొక్క కుటుంబ పోషణ కోసం, ఉపాధి కోసం కుట్టు మిషన్ అడగడం జరిగింది. వారికి మా ఫౌండేషన్ ద్వారా ఈరోజు సత్య జిత్ మానసా రెడ్డి సహకారంతో కుట్టుమిషన్ ఇవ్వడం జరిగింది ఇలా మా సంస్థ ద్వారా నిరుపేదల




కోసం వారి యొక్క అవసరాలు తీర్చుటకు సంస్థ ముందు ఎప్పుడూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## పొనగంటి మల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము, పొన్నగంటి సారంగం, బిట్ల కళావతి మోహన్, మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు నాయకులు కామిశెట్టి మల్లయ్య, పొన్నగంటి అంజయ్య, పొన్నగంటి రవీందర్, చందుపట్ల కృష్ణారెడ్డి, పొన్నగంటి కొమరయ్య, బల్గూరి మాధవరావు, జెమిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ప్యాక్స్ ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి సభ్యుడు కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల నర్సయ్య ఇటీవల మరణించారు. సంఘ సభ్యులు మరణిస్తే సంఘం చేసే ఆర్థిక సహాయంలో భాగంగా నర్సయ్య కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి సొసైటీ తరఫున 15,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్ సత్తు నర్సయ్య, రైతులు సత్తు తిరుపతి సొసైటీ కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి పీవీ రావుల వర్ధంతి వేడుకలు

**సూర్య గంగాధర**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఎంతో మందికి గూడు నిచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ పార్లమెంట్ మంత్రి, పార్లమెంట్ సభ్యులు కాకా వెంకటస్వామి 10వ వర్ధంతి,మాల మహానాడు ఫౌండర్ అధ్యక్షులు పివి రావు 19వ వర్ధంతిని గంగాధర మండల మధురనగర్ చౌరస్తాలో దళిత నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. నాయకుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ల శ్రీనివాస్, తాళ్ల స్వామి, నల్లాల రాజేందర్, తాళ్ల నరేష్, తాళ్ల దిలీప్, క్యాదసి ప్రమోద్,తాళ్ల పసుల శీను, దార్ల రాజేశం, భీమా ప్రేమ కుమార్, రాకేష్,తుమ్మల సమ్మయిల్, లక్ష్మణ్,దాసరి సంతోష్, కట్కామ్ సతీష్,బీజ్జక కొండయ్య,అశోక్, కంకణాల రాజనర్సయ్య, రాగుల సుధాకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

## ఆర్థిక భరోసా అందించిన గామ ఫౌండేషన్

**సూర్య, చొప్పదండి**



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజక వర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ ఫౌండేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆదివారం ఆర్థిక భరోసా అందించారు. చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్ మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీఓ ఇప్పనపల్లి తుకారం, కట్ల నాగరాజు,మారంపల్లి నాగభూషణం, అనుమల రాజు, దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం క్యాంపు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, అశాంతికి యేసు క్రీస్తు పరిష్కర మార్గం చూపించారన్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం ఏసుక్రీస్తు జీవితాంతం కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏసుక్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు దృక్కోణంలో మనిషిని చంపే మతాలు మనకొద్దని, మార్గం చూపే మతాలే కావాలన్నారు. క్రీస్తు బోధనలను విశ్వవ్యాప్తం చేస్తూ మంచికి బాటాలు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందుకు ఆయన క్రైస్తవ మత పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ అన్ని మతాల పండుగల మాదిరిగానే క్రిస్మస్ ముందస్తు వేడుకలను కూడా ఘనంగా క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం ద్వారా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంచి సంప్రదాయానికి నాంది పలికారని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవని అన్నారు. యేసుక్రీస్తు మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాస్టర్ తియోతి జయరాజ్, రెవ.రెడ్డిమల్ల ప్రసాద్, ప్రిన్స్ వెస్లీ, మామిడి మంజుల అనిల్, కె.రోజిలిన బెన్ హర్ , కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్, శంకర పట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, గోపగాని బస్వాగౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, బి.రాఘవరెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, సులోచన-శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్, నోముల అనిల్, అంతగిరి వినయ్ కుమార్, ఎమ్ ఎ సమద్, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు. సీఎస్ఐ చర్చ్ కమిటీ సభ్యులు కె.బెన్ హర్, లాజరస్, దేవ ఆశీర్వాదం, జి.పరంజ్యోతి, జ్యోతిఆర్నాల్డ్, రోజ్ లిన, లిల్లీ ప్రసాద్, సన్నీ, రేఖా ఆశీర్వాదం తదితరులు అతిథులను సన్మానించారు. ఈ వేడుకల్లో సెయింట్ ఆల్ సెయిన్స్ చర్చ్ సీఎస్ఐ వారి ఆధ్వర్యంలో సండే స్కూల్ విద్యార్థుల నృత్యాలు, పాటలు, యువతీ యువకులు పాడిన గీతాలు అలరించాయి.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారాలకై కృషి చేస్తా

## - మార్పు కోసమే రాజకీయాల్లోకి - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వి.నరేందర్ రెడ్డి

**సూర్య-మానకొండూర్**



ప్రతిపక్షమైన, పాలక పక్షమైన ఏ పార్టీ నుండి గెలిచిన నిరంతరం నిరుద్యోగుల సమస్యల పట్ల పోరాటం చేస్తూనే ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వావిలాల నరేందర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి మెదక్,నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వావిలాల నరేందర్ రెడ్డికి ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మానకొండూర్ నియోజవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. మానకొండూరులోని ఆంజనేయ స్వామి ఆలయం నుండి చెరువు కట్ట, తూర్పు దర్వజ, పల్లె మీద బస్టాండ్ మీదుగా వెయ్యి మందితో యువకులతో నరేందర్ రెడ్డి కి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పల్లెమీద క్రేన్‌తో భారీ గజమాలతో నరేందర్ రెడ్డి కి వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కే.ఎస్.కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు నరేందర్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సత్కరించి ఆయనకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేస్తున్నాని తెలియజేశారు. ఏ పార్టీకి సంబంధం లేకుండా తనకు మద్దతిచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని,శాసన మండలిలో తన వాయిస్ వినిపిస్తానన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి కృషి చేస్తానన్నారు. గురుకుల, మోడల్, కేజిబివిలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకై కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ గురుకులాలలో కీచన్, మెస్,కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలన్నారు.గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు.గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధిలో పర్యటించానని. చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని అన్నారు. కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ,నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు చేయూతనిస్తున్న జయన్న ఫౌండేషన్ కృషి అభినందనీయం

## - ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



వృద్ధులకు నేత్ర శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా చేయూతనిస్తున్న జయన్న ఫౌండేషన్ కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ స్వార్థం నిండిన ఈరోజుల్లో ప్రజల కోసం, ముఖ్యంగా వృద్ధుల కోసం శ్రమిస్తున్న జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరితల ను అభినందించాలని అన్నారు. వృద్ధులకు ఆరోగ్యం సరిగా ఉన్నప్పటికీ కంటి చూపు లేకపోతే ఎన్నో ఇబ్బందులు ఉంటాయని, అలాంటి కంటి చూపు బాగుండం కోసం వృద్ధుల పాలిట పెద్ద కొడుకుల ఆపరేషన్లు చేస్తున్న జైపాల్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవను ఒక బాధ్యతగా భావించి పనిచేస్తున్న జైపాల్ రెడ్డి దంపతులను ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, సొల్లు బాబు, ఇమ్మడి దయాకర్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి నేత్ర పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్నవారికి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ శంకర ఆసుపత్రికి బస్సులో తరలించారు.

# నూతన కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TSUTF) ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షులుగా దస్తరి. శివకృష్ణ ఎస్ఏ (జడ్.పి.హెచ్.ఎస్ వడ్లకొండ) మండల ప్రధాన కార్యదర్శి గా గుగ్లావత్ తిరుపతి నాయక్ ఎస్ఏ (జడ్.పి.హెచ్.ఎస్ గూడూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా మమత (జడ్.పి.హెచ్.ఎస్ వడ్లకొండ),వేణు గోపాల్ (MPPS తిమ్మా పూర్), కోశాధికారిగా ఇమ్మనుయెల్ (జడ్.పి.హెచ్.ఎస్ వడ్లకొండ) కార్యదర్శులుగా మహేష్ (జడ్.పి.హెచ్.ఎస్ వడ్లకొండ) మాధురి (జడ్.పి.హెచ్.ఎస్ వర్షకొండ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆడిట్ కన్వీనర్‌గా నరేష్, TSMS ఇబ్రహీం పట్నం VOTT కన్వీనర్‌గా ఇబ్రహీం, జడ్.పి.హెచ్.ఎస్ వర్శకొండ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# దైవారాధనతో కూడిన జీవనాన్ని సాగించాలి

**సూర్య వేములవాడ**



ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని ముఫ్తి మౌలానా కలీం అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.మానవుడు పుట్టినది మొదలు మరణించేవరకూ ఏ విధంగా జీవించాలనే నియమాలూ, నిబంధనలతో కూడిన దివ్య గ్రంథం ఖుర్ఆన్‌లో ఉందని వారన్నారు. అది మానవాళికి గొప్ప వరం, జీవన మార్గదర్శి అని చెప్పారు.ఎవరైతే దానిలోని నియమ నిబంధనలను పాటించి, దయ, క్షమ, దైవారాధనతో కూడిన జీవనాన్ని సాగిస్తారో వారు అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు బోధించారు. ముస్లిం సహోదరులందరూ భక్తి శ్రద్ధలతో ఐదు పూటల నమాజు చేయాలని, సమాజంలో ప్రతీ ఒక్కరితో కలిసి మెలిసి, సోదర భావంతో మెలగాలని, అదే ప్రపంచ శాంతికి దోహదపడుతుందన్నారు. అల్లాను నిత్యం దువా చేయాలని, ఆకలి దప్పులతో అలమటించే అనార్థులను ఆదుకోవాలన్నారు. కష్టకాలంలో ఉన్న వారికి సహాయ, సహకారాలు అందించడమే ఖురాన్ చూపిన రుజు మార్గం అన్నారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజీమ్, కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్, మసీద్ అధ్యక్షులు షేక్ ఇమాం, మొహమ్మద్ బషీర్,ముఫ్తీ హయాజుద్దీన్, మౌలానా ఆసిముద్దీన్, ఫహద్ పాషా, అంజద్ పాషా, నవాబ్ ఖాన్, గౌస్ బాబా,షేక్ అసిఫ్, సయ్యద్ అతిఖ్, షేక్ ఫిరోజ్ ముస్లిం కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు ఉన్నారు.



# తప్పిపోయిన చిన్నారులను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో జరుగుతున్న దొంగ మల్లన్న జాతరలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వారి తల్లిదండ్రులకు గొల్లపల్లి పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, ఎస్ఐ ఉమా సాగర్, కానిస్టేబుల్ సంపత్,పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

## - మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**



ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని వివేకానంద స్వామి మినీ స్టేడియంలో ఆదివారం రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. శిబిరంలో పలువురికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ స్వామి, డాక్టర్ అజయ్ కృష్ణ, నర్సింగ్ స్టాఫ్,రామ కృష్ణ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం రెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కౌన్సిలర్ లత-జగన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3, ఏ.పి.ఏ ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-3 ఏరియా నుండి ఓ.సి-




1 అడిషనల్ మేనేజర్ ఎ.కోటయ్య, సివిల్ విభాగం డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్.రామకృ

ష్ణ, ఓసీపీ-2 ఇ.పి.ఆపరేటర్ కె.లక్ష్మినారాయణ, ఓసీపీ-1 జనరల్ మజ్దూర్ పి.రాజయ్య, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి డిప్యూటి మేనేజర్ డి.అశోక్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్.యాదగిరి, సీనియర్ మైనింగ్ సర్దార్ కె.సంపత్ రావు, మల్టీ జాబ్ వర్కర్ మరియా దాస్ లు ఎంపిక కావడం జరిగింది. వీరిని సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.







# నెహ్రూ యువ కేంద్ర బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతం

**సూర్య గన్నేరువరం**

నెహ్రు యువ కేంద్ర (NYKS), యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మెంటన్, రన్నింగ్,షాట్ పుట్, క్రీడల్లో సుమారు 150 మంది యువకులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ,సుమారు 12 టీములు పాల్గొన్నాయి ఇందులో కబడ్డీ. గన్నేరువరం టీం విజయ వంతం అయింది. వాలీబాల్ రేపాక టీం



విజేతలుగా నిలిచారు. గెలిచిన టీమ్లకు కాసింపేట మాజీ ఎంపీటీసీ ఏలేటిచంద్రారెడ్డి చేతుల మీదుగా బహుమానాలు, మెడల్స్, ప్రశంసా పత్రాలు, ఇవ్వడం జరిగింది. ఏలేటి చంద్రా రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా ప్రాంగణంలో తమ సమయాన్ని ఎక్కువగా వెచ్చించి వారి జీవితానికి బాటలు వేసుకోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాని కలగజేస్తాయని ఒత్తిడి నుంచి దూరం చేస్తాయని మంచి వ్యాయామంగా కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో పీఈటీలు నరహరి, ప్రశాంత్, యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు అనిల్ రెడ్డి, రేపాక బాబు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## కాకా సేవలు గణనీయం

**-ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభ్యుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం కన్ఫెరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమములో కేంద్ర మాజీ మంత్రివర్యులు జి.వెంకట స్వామి (కాకా) వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై జి.వెంకట స్వామి (కాకా) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జి.వెంకటస్వామి భారత పార్లమెంటు సభ్యుడుగా, నిరు పేదల పెన్నిదిగా, కేంద్ర మంత్రిగా, అందరూ అభిమానంగా కాక గా పిలుచుకునే వెంకటస్వామి మామూలు స్థాయి నుండి అతున్నత స్థాయికి ఎదగడాని అన్నారు. వారు పేదలకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహా రావు, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వేణుగోపాల్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు, సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

## పొత్తూరు 'శ్రీ శేషాద్రి పంక్షన్ హాల్', పకృతి రిసార్ట్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని పోత్తురు గ్రామంలో ని శ్రీ శేషాద్రి పంక్షన్ హాల్, పకృతి రిసార్ట్ల యజమాని పోలే శ్రీనివాస్ ముద్రించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మానకొండూ రు ఎమ్మెల్యే డా.కవ్వంపెల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో అవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ రెడ్డి, చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ నాయకులు మహిళ నాయకులు, శ్రీ ప్రకృతి రిసార్ట్ & శ్రీ శేషాద్రి ఫంక్షన్ హాల్ యజమాని పోలె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాచ విద్యాసాగర్ గురువు స్వామి ఆశీస్సులతో కల్లూరి రాజు గురుస్వామి, ఎర్రం శంకర్ గురు స్వామిల ఆధ్వర్యంలో 22 మంది స్వాములు 41 రోజులు మాల దీక్ష ధరించి ఆదివారం రోజున ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు.

## నేడే మెగా హెల్త్ క్యాంపు

**- మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం లింగన్నపేట తండా సేవా లాల్ జగదాంబ దేవాలయం దగ్గర సోమవారం నేడే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని మండల ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో నిష్ణాతులైన వైద్య బృందం కార్డి యాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్, పీడియాట్రిషన్, గైనకాల జిస్ట్ వంటి నిపుణులైన వైద్య బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయ నున్నట్లు తెలిపారు.

## వివాహ వేడుక హాజరైన చల్మెడ

**సూర్య కోనరావుపేట**

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన బుట్టం సింగరయ్య -లింబవ్వల కుమారుని వివాహ వేడుక ఆదివారం ధర్మారంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్లో జరగగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి,అరె మహేందర్, శివతేజ రావు,సిద్దంశెట్టి శ్రీనివాస్, నాగుల రాజు గౌడ్,బీరయ్య, గోపాల్ రావు తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ సిరిసిల్ల అసెంబ్లీ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

**సూర్య తంగళ్లపల్లి**

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రెండవసారి సిరిసిల్ల నియోజ కవర్గ అధ్యక్షుడిగా గెలుపొందిన తంగళ్ళపల్లి కి చెందిన చుక్క రాజశేఖర్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించిన జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఫిషరీస్ చైర్మన్ రామచంద్రం, భూమేష్, వెంకటస్వామి,హన్మాండ్లు, జంగం పల్లి శేఖర్, నరసయ్య, భద్రాచలం,శ్రీనివాస్,నరేష్,నాగరాజు,వివిధ మండ లాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఆర్ యుపిపి టి మద్దతు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిర్వహి స్తున్న ధర్నా శిబిరాన్ని ఆర్ యుపిపి టి రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా ఆదివారం సందర్శించి మద్దతు తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని సౌక ర్యాలను సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బందికి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వేదిక ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు కట్కం నరేందర్, ప్రధాన కార్య దర్శి చందా సత్యనారా యణ, గౌరవాధ్యక్షులు సూర్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ సేవ రత్న అవార్డు అందుకున్న మనీషా పటేల్

**సూర్య మెట్‌పల్లి**

పశు వైద్యంలో పశు సంపద కు చేసిన సేవలను గుర్తించి ప్రపంచ చిరుధాన్యాల సంవ త్సరం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆద్వర్యంలో మెట్ పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్‌కు కిషన్ సేవ రత్న జాతీయ అవార్డును అందజేశారు. ఆదివారం యాదగిరి గుట్టలో నిర్వహించిన కార్యక్రమంలో మనీషా పటేల్ ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**సూర్య జగిత్యాల**

ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంఘ నాయకు డు అస్గర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్ 6000 ఇస్తామని చేయూత పథకం కింద నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చ లేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు వికలాంగులు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. దివ్యాంగుల డిమాండ్ నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, స్థానిక సంస్థలలో దివ్యాం గులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా పివీ, కాకల వర్ధంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం లో ఆదివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు స్వర్గీయ పివి రావు, దళిత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి గుడిసెల (గడ్డం) వెంకటస్వా మిల వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పిం చారు. ఇప్పుడు జరుగుతున్న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణకు వ్యతిరేకంగా గడ్డం వివేక్ వెంకటస్వామి చేస్తున్న పోరాటాన్ని మరువలే మన్నారు. నాటి నుండి నేటి వరకు మాలల అభ్యున్నతి కోసం హక్కుల కోసం పోరాడుతున్న వీరిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గోరుమంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైకల్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, మగ్గిడి వెంకటి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ నగర్ మహా పడిపూజలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం యూసుఫ్ నగర్ గ్రామం లోని శివాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు అనంతరం సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి, స్వగృహంలో జరిగిన పడిపూజలో కృష్ణారావు, పాల్గొ న్నారు. యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు వెంకటరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- అగ్నికి ఆహుతైన 4 తులాల బంగారం, రెండు లక్షల నగదు**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలో ఆదివారం తెల్లవా రుజామున ఆరెల్లి గంగారాజంకు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూ ట్‌తో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం అయ్యింది. గంగా రాజం కుటుంబ సభ్యులతో మల్లన్న పేట జాతరకు వెళ్ళాడు. అయితే ఎలుకలు విద్యుత్ వైర్లను కొరికి వేయడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని స్థానికులు బావిస్తున్నారు. ఈ ప్రమాదంలో 4 తులాల బంగారం, రెండు లక్షల నగదు పూర్తిగా కాలిపోయి నట్టు బాధితులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు.